# కావలసింది

**-చంపక్**

A అడల్ట్స్ ఓన్లీ!

వివాహం అనేది ఒక సత్రం లాంటిది. దానిలో ఉన్నవారు బయటకుపోయే తాపత్రయం లో ఉంటే బయటివారు లోనికి వచ్చే హడావుడిలో ఉంటారు!

ఆ సత్రంలో ప్రవేశానికి ఆత్రంగా ఎదురు చూస్తూ-అలవోకగా మంచం మీద మహావిష్ణువులాగ క్షణాలు లెక్కిస్తున్నాడు మాధవ్. అప్పటికే అతడు మంచం మీద పరిచిన మల్లె మొగ్గలన్నింటినీ ఏరి, బేసిన్‌లో పోసి ప్రక్కనున్న టేబుల్‌మీద పెట్టాడు. మంచం పందిరికి వేలాడదీసిన పూల మాలల్నీ తీసేశాడు.

కాని ఆ పూల పరిమళం, అగరొత్తుల సువాసనా అతనిని అలముకొనే ఉన్నాయి. టేబుల్ మీద వెండి పళ్ళెంలో చక్కగా అమర్చిన స్వీట్‌లు మూలుగుతున్నాయి. కానీ అతని దృష్టీ, ఆలోచనలూ కొద్ది సేపటిలో తెరుచుకోబోయే తలుపు మీదనే లగ్నం అయి ఉన్నాయి.

ఎట్టకేలకు తలుపు కొద్దిగా తెరుచుకొని అమ్మలక్కల కిలకిల నవ్వులు ఒక్కసారిగా లోనికి దూసుకొచ్చాయి. ఆ నవ్వులతో బాటు చేతిలో పాలగ్లాసుతో లోనికి నెట్టివేయబడిన మాలిని!

తలుపు మూసుకుంది గాని వెంటనే మాధవ్ తలపులు ఉక్కిరిబిక్కిరిగా తెరచుకోగా అంతదూరంలో సిగ్గులమొగ్గలా నిలబడివున్న మాలిని వైపు తదేకంగా చూస్తూ ఉండిపోయాడు మాధవ్.

తనతోబాటు పెళ్ళిచూపులకొచ్చిన మిత్రుడు అడిగిన ప్రశ్న అతనికిప్పుడు జ్ఞాపకం వచ్చింది. ఆమెలో ఏం చూసి తను వివాహానికి అంగీకరించాడు?! నిజమే. మహాకవులు అందానికి ప్రతీకలుగా వర్ణించే ఏ ప్రత్యేకతలూ లేవు మాలినిలో.

ఇవేవీ లేని మాలినిని తను వివాహం చేసుకోవడం ఆశ్చర్యమే.

నెమ్మదిగా ఆమె వైపు నడిచి భుజం మీద చేయి వేశాడు. ప్రథమస్పర్శ!

అతనికీ కొత్త. ఆమెకూ కొత్త! సినిమాల్లో చూపించేటట్లు జలతరంగిణి బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ వినిపించలేదు! శరీరాలు జలజలా ఒణికిపోనూ లేదు! కానీ ఏదో తీయని అనుభూతి మన సంతా పరుచుకుంది. చేతితో పాలగ్లాసు అందిస్తూ తలవంచుకొని వున్న ఆమె భంగిమ అతనికెంతగానో నచ్చింది.


పాదాలకు పసుపు, పారాణీ, చేతులకు గోరింట, తలకు పూలజడ-ఆహా, భారతీయ అలంకరణ ప్రత్యేకతే వేరు..అతని హృదయం పులకిస్తోంది. పాలగ్లాసుని ఒక చేతితో అందుకొని, రెండో చేతిని ఆమె భుజం చుట్టూ వేసి మంచం వద్దకు నెమ్మదిగా నడిపించుకు వెళ్ళాడు. గ్లాసుని టేబుల్ మీద వుంచి మంచం మీద కూర్చుంటూ ఆమెను ప్రక్కనే కూర్చుండ బెట్టుకున్నాడు.

అప్పుడు చూసింది మాలిని క్రీగంట. మంచం మీద మల్లె మొగ్గలు లేవు. పందిరికి పూలమాలలు లేవు. ప్రశ్నిస్తున్నట్టుబిడియంగా అతని వైపు చూసింది.

''నేను పుష్పవిలాపాన్ని భరించలేను మాలీ'' అన్నాడు మెత్తగా.

మాలి! కొత్తగా, తియ్యగా భర్తనోట మొట్టమొదటి పిలుపు!

''నేను కూడా కరుణశ్రీగారి అభిమానినే'' అంటూ పూలజడ



తీసేసి టేబుల్ మీద ఉంచేసింది.

''అందుకే నచ్చావ్!''

ఎందుకన్నట్లు చూసింది.

''నేను పెళ్ళి చూపులకు వచ్చినప్పుడు పుస్తకాల ర్యాక్‌లో కరుణశ్రీ రచ

నలు కనిపించాయి. టీపాయ్ మీద ఒక వారపత్రిక కనిపించింది. మనం ఏకాంతంగా మాట్లాడుకునే అవకాశం లభించినప్పుడు- ఆ వారపత్రికలోని సుఖసంసారం శీర్షిక చదువుతావా- అని అడిగాను. జ్ఞాపకం ఉందా?'' వీపు నిమురుతూ అడిగాడు.

మాలిని మాట్లాడలేదు.

''అంతకుముందు నేను నలుగురు అమ్మాయిల్ని చూశాను. నువ్వు ఐదోదానివి. వాళ్ళనీ అదే ప్రశ్న అడిగాను. వాళ్ళేం చెప్పారో తెలుసా? ఛీఛీ అలాంటివి చదవం అన్నారు వాళ్ళు. అలా అనడంలోనే వాళ్ళు అబద్ధం చెబుతున్నారని తెలిసిపోయింది. నువ్వు మాత్రం సంకోచిస్తూనే నిజం చెప్పావు. సరసమైన కథలూ చదువుతానని చెప్పావు. ఆ నిజాయితీ నాకు నచ్చింది'' అంటూ ఆమె చిబుకాన్ని మునివేలుతో పైకి ఎత్తాడు.

ఆమె కళ్ళు మూసుకుంది. ఎర్రని పెదవులు సన్నగా కంపిస్తున్నాయి. ఆ రెండు పెదవుల మధ్య నుంచి కనిపిస్తున్న రెండు దంతాలు తళుక్కున మెరిశాయి- ముత్యాల్లాగ.

''అలా చెప్పినందుకు నా గురించి మీరు అపార్థం చేసుకుంటారేమోనని ఎంత టెన్షన్‌కు గురి అయ్యానో'' అందామె- ఒణుకుతున్న స్వరంతో.

జీవితం సుఖమయం కావాలని అందరూ కోరుకుంటారు. కాని ఆ సుఖానికి ఒక కారకం అయిన శృంగారం గురించి మాట్లాడితే చాలు, సంస్కృతి సంప్రదాయం అంటూ తల్లడిల్లిపోతారు చాలామంది. అంతేకాదు ఏకాంతంలో, పడకగది చీకటిలో స్త్రీ కాస్త చొరవ చూపితే చాలు ఆమె శీలాన్నే శంకించే ప్రబుద్ధులున్న దేశం యిది. కానీ మాధవ్ అలాంటివాడు కాదు.

తన రెండు చేతులతో ఆమె రెండు చెక్కిళ్ళనూ అదిమి ఆమె ముఖాన్ని దగ్గరగా లాక్కుని ''బోలెడు సరసమైన కథలు చదివావుకదా, ఎంత సారం వంటబట్టించుకున్నావో చూస్తాను'' అంటూ పెదవులపై సున్నితంగా చుంబించాడు.

పెద్దలు నిర్ణయించిన సుముహూర్తంలో, ఆకాశమార్గంలో దేవతలు విహరిస్తూ ఆశీర్వదిస్తూ ఉండగా.. లభించిన తొలి ముద్దు!

ఇద్దరి గుండెలూ ఝల్లుమన్నాయి. నరాలు హోరెత్తిపోయాయి. ఆమె కొంచెం దూరంగా జరిగి సంబాళించుకుంది.

''పెదవులతో పెదవులపై రాసే ప్రేమలేఖయే జీవితం- అంటారు. కాని ప్రేమలేఖ రాద్దామంటే నీ పెదవులేమో రేఖామాత్రం. నిజం చెప్పాలంటే నీకన్నీ చిన్నవే. నోరు చిన్నది. కళ్ళు చిన్నవి'' అంటూ దృష్టి ఛాతీ మీదకు మళ్ళించాడు కొంటెగా.

వేళాకోళం అని గ్రహించిందామె. నొచ్చుకోలేదు. తొలిచుంబనం వల్ల ఆమె హృదయం మెరమెరలాడుతోంది. అందుకే బిడియపడకుండా ''బాహ్యసౌందర్యం కాదు, అంతఃసౌందర్యం చూడాలి సార్'' అంది మృదువుగా.

ఏదీ, చూడనీ అంటూ జాకెట్ హుక్స్‌మీదకు చేయి జరిపాడు మాధవ్ చిలిపిగా.

మృదువుగా ప్రతిఘటిస్తూ కళ్ళు మూసుకొని 'లైటు' అంది.

''ఉండనీ. కాంతిలో అందాలు ప్రస్ఫుటిస్తాయి''

''హు! పట్టపగలే కనిపించని అందాలు యిప్పుడేం కనిపిస్తాయి?''

ఆమె స్వరంలోని జీరకు విచలితుడైన మాధవ్ లేచి లైటార్పి వచ్చాడు. కూర్చున్న ఆమెను లేవదీసి హృదయానికి హత్తుకొని ''కోకిల పాట విని పరవశిస్తాం గాని దాని అందం గురించి ఆలోచిస్తామా?'' అన్నాడు మృదువుగా.

మొదటి కౌగిలి.. ఆమెకూ, అతనికీ.

గుండెల్లో ఏదో అలజడి, నరాల్లో గుబగుబ. బలమైన బాహు బంధంలో ఎముకలు విరిగిపోతున్నట్టున్నా, హృదయం పగిలిపోతున్నట్టు అనిపించినా, ఎంతో హాయి, మరెంతో ఆనందంతో విలవిల లాడిపోతోందామె.

ఆమె మెడ మీద పెదవులతో కితకితలూ పెడుతూ, వెన్నుమీద పైనించి కిందకు వేలితో గీతలు గీస్తూ, పిరుదులు అద్దుకొని ''మాలీ! నీకన్నీ చిన్నవే అంటూ గేలి చేసి బాధించాను కదూ! సారీ'' అన్నాడు.

''ఫ్రెండ్స్ నోట అలాంటి కామెంట్స్ విని, విని బాధపడిన మాట నిజమే కాని యిప్పుడు మీనోట ఆ మాటలు- హాయిగా ఉంది. ఎందుకంటే మీరు నావారు!''

చీకటి ఆమెకు ధైర్యాన్నిచ్చినట్టుంది- ఫ్రీగా మాట్లాడుతోంది.

''నీది విశాల హృదయం సుమీ''

''కాదు! నాది గుప్పెడు మనస్సే. గుప్పెడు అంటే తెలుసుకదా.. చాలా తక్కువ... చిన్నది!'' అని నవ్వింది.

అతడూ నవ్వాడు. నవ్వు

## రోగ నిరోధక శక్తి పెరగాలంటే సెక్సే మందు

మానవశరీర ఆరోగ్యం రోగ నిరోధక
శక్తి మీద ఆధారపడి వుంటుంది. రోగనిరోధక శక్తి
చక్కగా వుంటే మీ ఆరోగ్యం కూడా దివ్యంగా
వుంటుంది. రోగాలు రాకుండా మీ శరీరంలోని రోగ
నిరోధకశక్తి పోరాటం చేస్తుంది. రోగనిరోధకశక్తి పెర
గాలంటే సమతుల ఆహారం, వ్యాయామం, విశ్రాంతి,
మంచి అలవాట్లు ప్రధాన పాత్ర వహిస్తాయని ఇంతవ
రకూ అనుకుంటూ వచ్చారు. అయితే సెక్స్ కూడా
రోగనిరోధకశక్తిని పెంచుతుందని తాజా పరిశోధనల్లో నిర్ధారణ
అయింది.

అమెరికాలోని విల్కేస్ యూనివర్శిటీలో జరిగిన పరిశోధనల వల్ల సైంటిస్టులు ఏం
చెబుతున్నారంటే వీలయినంత తరచుగా సెక్స్‌లో పాల్గొనండి అందువల్ల మీ రోగనిరోధక
శక్తి పెరుగుతుందంటున్నారు. దాదాపు వెయ్యి మంది స్త్రీ, పురు



షులను మూడు, నాలుగు గ్రూపులుగా విభజించారు. ఈ నాలుగు గ్రూపుల కేటగిరీ ఏ విధంగా జరిగిందంటే ఏ గ్రూప్ రోజూ సెక్స్‌లో పాల్గొనేవాళ్ళు. బి గ్రూప్ రెండురోజులకొకసారి సెక్స్ చేసేవాళ్ళు. సి గ్రూప్ వారానికి రెండుసార్లు సెక్స్‌లో పాల్గొనేవాళ్లు. డి గ్రూప్ పదిహేనురోజులకొకసారి సెక్స్ మొక్కుబడిగా తీర్చుకునేవాళ్ళు.

ఆశ్చర్యకరంగా రోజూ సెక్స్‌లో పాల్గొనేవాళ్ళ రోగ నిరోధక శక్తి అద్భుతమైన స్థాయిలో వుంది. దీర్ఘకాల రోగాల సంగతి అటుంచి రోజువారి జలుబు, దగ్గుల్లాంటివి కూడా ఎ కేటగిరీ వాళ్ళ దరిదాపుల్లోకి రాలేకపోయాయి. రెగ్యులర్ సెక్స్ కారణంగా శరీరంలో రోగ నిరోధక శక్తిని యాక్టివేట్ చేసే హార్మోనులు విడుదల అవుతాయనీ, ఆ కారణంగానే రెగ్యులర్ సెక్స్ చేసేవాళ్ళు ఆరోగ్యంగా ఉంటారంటున్నారు సైంటిస్టులు. ఇది మీరూ ట్రై చేసి కన్ఫర్మ్ చేసుకోండి.

**-ఆదెళ్ళ**

తూనే తన భుజం మీదున్న ఆమె ముఖాన్ని ఎదుటకు లాక్కుని పెదువుల్ని బలంగా చుంబించాడు.

ఓపరాని ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయిందామె. ఊపిరి అందలేదు అయినా యింకా యింకా కావాలన్న తపన..కాని ఊపిరి పీల్చుకోడానికి కాసేపు బ్రేక్...

పెదవుల్ని అయితే వదిలాడు గాని మాధవ్ చేయి ఆమె నడుము చుట్టూ బిగించే ఉంది. ''కవులు అధరం ఎంతో మధురం అంటూ కవిత్వం చెబుతారు గాని ఓస్ అధరామృతం అంటే యింతేనా?'' అన్నాడు అమాయకంగా.

''తియ్యని పాలు తాగాక, అధరం మధురమే'' అంటూ పాలగ్లాసు అందించిందామె. సగం తాగి మిగిలినదామెకిచ్చాడు.

''నా అంత అదృష్టవంతురాలు లేదు'' అంది సంతృప్తిగా గ్లాసు అందుకొని తాగుతూ.

''అరగ్లాసు పాలకే అదృష్టం అంటున్నావా?'' చిలిపిగా అడిగాడు.

''అది కాదు! నన్ను చూడవచ్చిన ఎవరికీ నేను నచ్చలేదు. బాధ కలిగింది. విసుగేసింది. ఇంక పెళ్ళిచూపులూ వద్దు, పెళ్ళీ వద్దని నిర్ణయించుకొని...''

మాట పూర్తికాకుండానే ఆమె పెదవుల తడిని తన పెదవులతో తుడి చేస్తూ ''ఈ ఒక్క ఛాన్స్ చూద్దామని ఆఖరి ఛాన్స్ నాకిచ్చావు కదూ?'' అడిగాడు.

''అవును! ఆఖరి ఛాన్స్ అదర గొట్టేసింది! అందుకే అదృష్టవంతురాలిని అంటున్నా'' అంటూ అతనికి హత్తుకుపోయింది.

''నాకు మాత్రం భయం, భయం గా ఆందోళనగా ఉంది'' అన్నాడు మంచం మీదకు వాలిపోతూ. మొదటిసారిగా అతని స్వరం గంభీరంగా మారిపోయింది.

అతని పొట్టమీద అడ్డంగా వాలి షర్ట్ గుండీలు విప్పి ఛాతిమీద వేలితో ముగ్గులు వేస్తూ ముద్దుపెట్టుకుంది. బిడియంతో బిగుసుకుపోకుండా మొదటిరాత్రిని మహత్తర జ్ఞాపికగా తీర్చిదిద్దబోతున్న ఆమె చొరవకు అతని హృదయం ఉప్పొంగిపోయింది. కాని అంతలోనే ఏదో అనుమానం....

''ఇలా చెయ్యమని మీ అమ్మగాని చెప్పిందా?'' హటాత్తుగా అడిగాడు.

నొచ్చుకుంది కాబోలు. చటుక్కున అతనిపై నుంచి లేచి నిటారుగా కూర్చుంది.

''మీ భయం, ఆందోళన ఎందుకో-అర్థం అయిందిసార్'' అంది గంభీరంగా. తర్వాత ఆమె మాట్లాడలేదు. అతనూ మాట్లాడలేదు. పైన తిరుగుతున్న ఫ్యాన్ మాదిరిగా వాళ్ల ఆలోచనలూ గిర్రున తిరుగుతున్నాయి.

అతనికి తల్లితో అనుబంధం ఎక్కువ. తండ్రి చిన్నతనంలోనే చనిపోతే అష్టకష్టాలుపడి రెక్కలు ముక్కలు చేసుకొని తనని యింతటి వానిగా చేసిన తల్లిని జీవితాంతం సుఖపెట్టాలని అతని కోరిక.

అయితే యిప్పుడొక కొత్త వ్యక్తి తన జీవితంలో ప్రవేశించింది. పాత సమీకరణాలు మారవచ్చు. ఘర్షణలు తలఎత్తవచ్చు. కాని, అమ్మ బాధపడకూడదు. ఆలీ బాధపడకూడదు. తన జీవితం ఏం మలుపు తీసుకోబోతున్నదో అని అతని భయం.

పెళ్ళి చూపుల్లో అందరూ బుద్ధిగానే కనిపిస్తారు. తర్వాతనే అసలు గుణగణాలు బయటపడేది. చాలామంది అమ్మాయిలు వివాహం అయాక 'సంసార మారుతి'ని తాము నడపడం మానేసి తమ తల్లులకు స్టీరింగ్ అప్ప చెబుతారు. ఆ తల్లులేమో అయినదానికీ కానిదానికీ సమస్యలు సృష్టించి, నిప్పురాజేసి ఉమ్మడి కుటుంబాలను విచ్ఛిన్నం చేసి వేరెంటికాపురం దిశలో బండి నడుపుతారు.

మాలిని తల్లి ఎలాంటిదో! ఆమె అనవసరంగా తమ సంసారంలో తలదూర్చి సమస్యలు సృష్టిస్తుందేమోనని అతని భయం. ఆందోళన.

అతని భావాలను సరిగానే అర్థం చేసుకుంది మాలిని.

మౌనాన్ని భంగం చేస్తూ దీర్ఘంగా నిట్టూర్చి ''మాలీ, పెళ్ళిచూపుల్లో నా ప్రశ్నలకు నిజాయితీగా సమాధానం చెప్పావు. ఇప్పుడూ అలాగే చెప్పు. మీ అమ్మగారు ఎలాంటివారు.''

''తొంభయిశాతం తల్లులు ఎలాంటివారో అలాంటిదే''

''అంటే?''

''చాలామంది తల్లులు చదువులేనివారే. ఉమ్మడి కుటుంబాల్లో అత్తవారింట అష్టకష్టాలు పడినవారే. వాళ్ళ హృదయాలలో ఉమ్మడి కుటుంబాల కన్నా వేరెంటి కాపురాలే నయం అన్న భావన మెదులుతూ ఉంటుంది. తమలాగ కష్టపడకూడదన్న కోరికతో కన్న కూతుళ్ళ బ్రెయిన్ వాష్ చేస్తుంటారు.''

''మీ అమ్మగారు కూడా అలాంటిదేనా?'' ఆందోళనగా అడిగాడు మాధవ్.

''కానీ నేను అమ్మ చేతిలో బొమ్మను కాను సార్! అత్తలేని కోడలు ఉత్తమురాలు అంటారుగాని అత్త ఉన్న కోడలు కూడా ఉత్తమురాలే అని నేను నిరూపించబోతున్నా. నన్ను విశ్వసించవచ్చు'' అందామె దృఢంగా.

మాధవ్ హృదయం ఉప్పొంగిపోయింది. ఆనందం అర్ణవం అయింది. ''సగంలో ఆగిపోయిన పని పూర్తి చెయ్యి మరి'' అన్నాడు.

''సగంలో ఆగిన పనా?!'' ఆశ్చర్యపోయింది మాలిని.

చటుక్కున ఆమెను తన మీదకు లాక్కున్నాడు.

''అవునూ, యివన్నీ నీకెలా..''

అతని ప్రశ్నను పూర్తి చేయనివ్వలేదామె.

అనంగ కదనరంగంలో హోరాహోరీ తలపడి అలసి సొలసి కాస్త బ్రేక్ తీసుకున్నప్పుడు హటాత్తుగా జ్ఞాపకం వచ్చిందతనికి-ఆమె వారపత్రికలు చదువుతుందనీ, చాలామందిలా చదివింది చదివినట్టే వదిలేయకుండా సూచనలూ, సరస కథల సారాంశాలూ వంటపట్టించుకుందనీ. అంతేకాదు సుఖ సంసారానికి కావలసింది కాస్త సహకారం మరికాస్త సానురాగం అని ఆమె నిరూపించబోతున్నందుకు సంతృప్తిగా నిట్టూర్చి రెండో యుద్ధానికి సిద్ధ పడ్డాడు మాధవ్!

